క్లుప్తంగా

మాజీ వలంటీర్లతో టీడీపీ నేతల వాగ్వాదం

వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం ఉదయం వెంకటగిరి పట్టణంలోని టీచర్స్ కాలనీ 272 పోలింగ్ బూత్‌లో వైఎస్సార్ సీపీ తరఫున మాజీ వలంటీర్లు ఎన్నికల విధుల్లో ఉన్నారు. అక్కడికి చేరుకున్న టీడీపీ నేతలతో వారు విధుల్లో ఎందుకు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. దీంతో మాజీ వలంటీర్లు తాము ఎందుకు వెళ్లాలని నిలదీశారు. ఈక్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అదేవిధంగా ఇక్కడ ఉదయం ఈవీఎంలు మొరాయించాయి. అధికారులు వాటిని సరిచేసి పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

ఓటమి భయంతోనే టీడీపీ కూటమి నేతల దాడి


దుగ్గరాజపట్నంలో ప్రశాంత పోలింగ్ అనంతరం సంతోషం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

వాకాడు : మండలంలో సోమవారం జరిగిన పోలింగ్‌లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఎక్కువ శాతం ఓట్లు పోలవుతున్నాయన్న అనుమానంతో టీడీపీ కూటమి నేతలు పలుచోట్ల వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు పాల్పడ్డారు. వాలమేడు పోలింగ్ బూత్ వద్ద కర్రలు చేతపట్టి వైస్ ఎంపీపీ వివి రమణయ్య, కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారు. కొండాపురం, వాకాడు గొల్ల పాళెంలోనూ దాడులకు దిగారు. పోలీసులు జోక్యంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దుగ్గరాజపట్నం పోలింగ్ బూత్ వద్ద వివాదాలు జరగకుండా వైఎస్సార్ సీపీ యూత్ జాగ్రత్తలు తీసుకున్నారు.

కండలేరులో 6.842 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 6.842 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 220 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 70 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నాయుడుపేటలో 95 శాతం పోలింగ్

నాయుడుపేటటౌన్: మండల పరిధిలోని మడపలం గ్రామంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో 95 శాతం పోలింగ్ నమోదైంది. గ్రామంలోని 87వ పోలింగ్ బూత్‌లో మొత్తం 419 మంది ఓటర్లు ఉండగా ఇందులో 401 మంది ఓటు హక్కును వినియోగించుకుని రికార్డు సృష్టించారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు సైతం ఎన్నికలకు హాజరై ఓటు హక్కు వినియోగించుకోవడంతో 95 శాతం పోలింగ్ జరిగినట్లు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు దేవారెడ్డి విజయులు రెడ్డి, బాబురెడ్డి, సన్నరెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు తెలిపారు.

దక్కిలి: దగ్గవోలు ఉదయం 8గంటలకు ఓటేసేందుకు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


ఓటు వేయడానికి వెళుతున్న వృద్ధుడు


సైదాపురం: చాగణం పోలింగ్ కేంద్రం వద్ద క్యూకట్టిన మహిళలు


పోటెత్తిన ఓటర్లు

- ప్రశాంతంగా పోలింగ్
- ఎండను సైతం లెక్కచేయకుండా బారులు తీరిన ప్రజలు
- వెంకటగిరి నియోజకవర్గంలో పోలింగ్ శాతం: 79.96

సైదాపురం/వెంకటగిరి రూరల్: వెంకటగిరి నియోజకవర్గంలో సోమవారం ఉదయం ప్రారంభమైన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రజలు ఉదయం ఏడు గంటలకే పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించాయి. అధికారులు వెంటనే అప్రమత్తమై వాటిని సరిచేసి పోలింగ్‌ను ప్రారంభించారు. పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. క్రమేపీ ఓటర్ల సంఖ్య పెరిగింది. ఎండకు ఇబ్బంది పడకుండా షామియానా ఏర్పాటుచేశారు. అలాగే తాగునీరు అందుబాటులో ఉంచారు. వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. గ్రామాల్లో మహిళా ఓటర్లు పెద్ద ఎత్తున వచ్చారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకే వాహనాలను నిలిపివేశారు. లోపలికి సెల్‌ఫోన్లను అనుమతించలేదు. 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎక్కడా గుంపులుగా ఉండకుండా చర్యలు తీసుకున్నారు. సాయంత్రం ఆరు గంటలకు క్యూలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు.

సైదాపురం మండలంలోని 100, 106, 122 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు పనిచేయకపోవడంతో కొంతసేపు పోలింగ్ ఆగింది. అధికారులు వెంటనే మరో ఈవీఎంను ఏర్పాటు చేయడంతో ప్రారంభమైంది. చాగణం, మర్లపూడి గ్రామాల్లో చెదురుమదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఒక సీఐ, ఒక ఎస్‌ఐ, ఆరుగురు ఏఎస్‌ఐలు, 80 మంది పోలీసులను నియమించారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, రూట్ అధికారులు పోలింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా తిరుపతి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఎం గురుమూర్తి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర పరిశీలకులు ఎమ్మార్సీరెడ్డి విశ్వోదయ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

ఈవీఎంపై పడిన ఓటరు

వెంకటగిరి రూరల్ మండలం పారుపోలు గ్రామంలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో ఓటు వేసేందుకు వచ్చిన ఒక ఓటరు అదుపుతప్పి ఈవీఎంపై పడ్డారు. దీంతో అది కింద పడిపోయింది. అరగంట పాటు పోలింగ్ ప్రక్రియ ఆగిపోయింది. అతనిపై స్థానికులు, రాజకీయ పార్టీల నేతలు, ఏజెంట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాపూరులో..

రాపూరు: మండలంలో సోమవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 6.30 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. చదురుమదురు సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి రాపూరు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, నాయకులు ఉన్నారు.


రాపూరు పోలింగ్ కేంద్రం వద్ద మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


రాపూరు : నవాబుపేట పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

దక్కిలిలో..

దక్కిలి: మండలంలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకే ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. మండలంలో మొత్తం ఓటర్లు 32,370 మంది ఉండగా 28,119 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి దక్కిలి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. నేతలకు ఓటింగ్‌పై దిశా నిర్దేశం చేశారు. మాదిరెడ్డి మునిరామ్‌రెడ్డి, గడ్డం రాఘవరెడ్డి, దక్కిలి పెంచలరెడ్డి, కే వేణుగోపాల్, వాసురెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల దౌర్జన్యం

మండలంలోని దక్కిలి, దేవునివెల్లంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై టీడీపీ నాయకులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఒక దశలో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎస్‌ఐ చౌడయ్య సిబ్బందితో అక్కడికి చేరుకుని లాఠీ చార్జ్ చేసి ఇరుపక్షాల వారిని అక్కడి నుంచి తరిమేశారు. ఘటనాస్థలంలో జరిగిన వ్యవహారాన్ని వీడియో తీశారు. దేవునివెల్లంపల్లిలో టీడీపీ నాయకులు పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేపట్టారు. దీనిపై ప్రశ్నించిన వైఎస్సార్ సీపీ నాయకులపై దాడికి దిగారు. ఎస్‌ఐ చౌడయ్య అక్కడికి చేరుకుని వారిని పంపించేశారు.

కలువాయిలో..

కలువాయి: మండలంలో సోమవారం అసెంబ్లీ, లోక్‌సభ సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.

వాకాడులో 82.79 శాతం పోలింగ్

వాకాడు : వాకాడు మండలంలో 82.79 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు. మండలంలో 36 పోలింగ్ కేంద్రాలు ఉండగా 30,246 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళలు 12,933, పురుషులు 12,182 మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో 25,042 ఓట్లు పోలైనట్లు తహసీల్దార్ నరసింహారావు తెలిపారు.

బాలాయపల్లిలో..

బాలాయపల్లి(సైదాపురం) : బాలాయపల్లి మండలంలోని సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 6 గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు. పలు కేంద్రాల్లో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. చిలమనూరు, వెంకటగిరి రూరల్ మండలంలోని పెట్లూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను వైఎస్సార్‌సీపీ వెమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. వెంగమాంబపురం, కయ్యూరు, అక్కసముద్రం, బాలాయపల్లి, మన్నూరు పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సార్ సీపీ, టీడీపీ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. నిడిగల్లులో ఈవీఎం మొరాయించడంతో 1.30 గంటల పాటు పోలింగ్ ఆగిపోయింది. ఓటర్లు ఇబ్బంది పడ్డారు.



కలువాయి: ఓటు వేసిన జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్ రెడ్డి, కుల్లూరులో ఓటు వేసిన మాదాసు గంగాధర్


దక్కిలి: ఓటు వేసి వస్తున్న వృద్ధురాలు


వాకాడు : కొండాపురంలో ఓటుకోసం వస్తున్న వృద్ధుడు


రాపూరులో ఓటు హక్కును వినియోగించుకోనేందుకు వీల్‌చేర్‌లో వస్తున్న వృద్ధురాలు


దక్కిలి: పోలీసులతో వాగ్వాదానికి టీడీపీ నాయకులు


దక్కిలి పోలింగ్ కేంద్రం వద్ద నాయకులతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


దక్కిలి : వైఎస్సార్‌సీపీ నేతలపై దాడి చేస్తున్న టీడీపీ నాయకులు


సైదాపురం: చాగణం పోలింగ్ కేంద్రం వద్ద క్యూకట్టిన మహిళలు


దక్కిలి: దగ్గవోలు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


కలువాయి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7 గంటలకే బారులు తీరిన మహిళా ఓటర్లు


వెంకటగిరి : ఓటు కోసం పెద్ద సంఖ్యలో వచ్చిన ఓటర్లు


వెంకటగిరి రూరల్ : పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు


వెంకటగిరి రూరల్ : వృద్ధురాలిని తీసుకెళ్తున్న సహాయకులు


వెంకటగిరి రూరల్ : బందోబస్తులో ఉన్న డీఎస్పీ వైదేశ్వరరావు, పోలీసు సిబ్బంది

ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు


నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి


నేదురుమల్లి రాజ్యలక్ష్మి


వీసీ సాయికృష్ణ యాచేంద్ర

వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి క్రాస్ రోడ్డులోని 274 పోలింగ్ బూత్‌లోనూ, ఆయన తల్లి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వెంకటగిరిలోని ఉపాధ్యాయ నగర్‌లో ఉన్న 280 పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు, ఎస్వీబీసీ చైర్మ న్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర, సత్యసాయి చంద్ర సోమవారం ఉదయం వెంకటగిరిలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలోని బూత్ నెం 256లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ఆర్వీఎం ఉన్నత పాఠశాల బూత్‌లో వైఎస్సార్‌సీపీ నేత బొలిగర్ల మస్తాన్‌యాదవ్ దంపతులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఓటు వేశారు.


ఎమ్మెల్సీ బల్లికళ్యాణ్ చక్రవర్తి


నక్కా భానుప్రియ, కుటుంబ సభ్యులు


దొంతు శారద


మస్తాన్‌యాదవ్

వెల్లువెత్తిన ఓటరు చైతన్యం

- గూడూరు నియోజక వర్గంలో పోలింగ్ శాతం: 76.30
- 6 గంటల తర్వాతా క్యూలో ఉన్న జనం
- మరింతగా పెరగనున్న పోలింగ్ శాతం

గూడూరు రూరల్ : ఎన్నడూ లేని విధంగా ఈదఫా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఓటు వేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 120–గూడూరు అసెంబ్లీ (ఎస్సీ) నియోజకవర్గానికి సంబంధించి పలుచోట్ల ఈవీఎంలు నెమ్మదించడం, సర్వర్‌లు పనిచేయకపోవడంతో ఓటింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగింది. సాయంత్రం 6 గంటలకు ముందుగానే క్యూలలోకి వచ్చిన వారిని ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. 6 గంటల సమయానికి 75.61 శాతం ఓటింగ్ శాతం నమోదు కాగా పలుచోట్ల రాత్రి 8 గంటల వరకు పోలింగ్ జరిగే అవకాశం ఉంది. దీంతో పోలింగ్ శాతం మరింతగా పెరిగే అవకాశం ఉంది.

పలుచోట్ల చెదురుమదురు ఘటనలు...

గూడూరు రూరల్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద చెదురుమదురు ఘటనలు జరిగాయి. తిమ్మసముద్రంలో పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ నాయకులు రెచ్చిపోయారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దౌర్జన్యానికి దిగారు. కార్లలో బయటి ప్రాంతాల వారిని తీసుకొచ్చి భయభ్రాంతులకు గురిచేశారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊటుకూరు మహేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ మెడనూలు శ్రీనివాసులురెడ్డి అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు. కందుకూరులో చివరి నిమిషంలో ఓటర్లను అనుమతించే విషయంలో పోలీసులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

పోలింగ్ సరళి పరిశీలన...

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు యద్దల నరేంద్రరెడ్డి ఎంపీపీ బూదూరు గురవయ్యతో కలసి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న పొనకా దంపతులు

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, ప్రముఖ పారిశ్రామిక వేత్త పొనకా శివకుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

రాత్రి వరకు కొనసాగిన పోలింగ్

చిల్లకూరు : మండలంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. తీర ప్రాంతంలోని కాకువారిపాళెం పాఠశాలలోని పోలింగ్ కేంద్రలో ఈవీఎం మొరాయించింది. అధికారులు మరో ఈవీఎంను అక్కడకు చేర్చి పోలింగ్ మొదలు పెట్టే సరికి ఉదయం 11 గంటలు అయింది. వృద్ధులు, దివ్యాంగులను పోలీసులు పోలింగ్ బూత్‌లలోకి తీసుకెళ్లి ఓటు వేయించారు.


గూడూరు రూరల్ : విందూరులో పోలింగ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ కరుణ్‌కుమార్


గూడూరు రూరల్ : తిమ్మసముద్రంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న మహేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి


గూడూరు రూరల్ : మిట్టాత్మకూరులో నేతలతో మాట్లాడుతున్న యద్దల నరేంద్రరెడ్డి


విందూరులో ఓటు వేసేందుకు వెళుతున్న దివ్యాంగుడు


వృద్ధుడిని వీల్ చైర్‌లో తీసుకొస్తున్న దృశ్యం


చిల్లకూరు: వీల్ చైర్‌లో వృద్ధుడిని తీసుకువెళుతున్న పోలీస్


చిల్లకూరు: ఓడూరులో క్యూలో ఉన్న ఓటర్లు

క్లుప్తంగా

95 శాతం పోలింగ్

నాయుడుపేటటౌన్: మండల పరిధిలోని మడపలం గ్రామంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో 95 శాతం పోలింగ్ నమోదైంది. గ్రామంలోని 87వ పోలింగ్ బూత్‌లో మొత్తం 419 మంది ఓటర్లు ఉండగా ఇందులో 401 మంది ఓటు హక్కును వినియోగించుకుని రికార్డు సృష్టించారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు సైతం ఎన్నికలకు హాజరై ఓటు హక్కు వినియోగించుకోవడంతో 95 శాతం పోలింగ్ జరిగినట్లు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు దేవారెడ్డి విజయులు రెడ్డి, బాబురెడ్డి, సన్నరెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు తెలిపారు.

ఉత్సాహంగా ఓటు వేసిన నాయకులు



ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్ఆర్ఐ చిల్లకూరు గోపిరెడ్డి తదితరులు

నాయుడుపేటటౌన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పలు పార్టీల నాయకులు సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా వారి ఓటుహక్కును వినియోగించుకున్నారు. మాజీ మంత్రి పసల పెంచలయ్య సతీమణి పసల జ్ఞానావతి తుమ్మూరు గ్రామంలో ఓటు వేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి స్వగ్రామమైన బిరదవాడ గ్రామంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, తంబిరెడ్డి బలరామిరెడ్డి, టీఎంఆర్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్స్ అధినేత తంబిరెడ్డి మోహన్ రెడ్డి తదితర నాయకులు ఓటేశారు. జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి మేనకూరులో, నాయకులు ఎన్ఆర్ఐ చిల్లకూరు గోపిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవ రెడ్డి, దారరవి నాయుడుపేట పట్టణంలో, వేణుంబాక లక్ష్మీనారాయణరెడ్డి విన్నమాలలో ఓటుహక్కును వినియోగించుకున్నారు.

కండలేరులో 6.842 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 6.842 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 220 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 70 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఓటమి భయంతోనే టీడీపీ కూటమి నేతల దాడి

వాకాడు : మండలంలో సోమవారం జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల అభ్యర్థులకు ఎక్కువ శాతం ఓట్లు పోలవుతున్నాయన్న అనుమానంతో టీడీపీ కూటమి నేతలు పలుచోట్ల వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు పాల్పడ్డారు. మండలంలోని వాలమేడు పోలింగ్ బూత్ వద్ద కర్రలు చేతపట్టి వైస్ ఎంపీపీ వివి రమణయ్యతోపాటు పలువురు వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారు. అలాగే కొండాపురం, వాకాడు గొల్లపాళెం గ్రామాల్లోనూ దాడులకు దిగారు. పోలీసులు జోక్యంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దుగ్గరాజపట్నం పోలింగ్ బూత్ వద్ద వివాదాలు జరగకుండా వైఎస్సార్‌సీపీ యూత్ ముందు జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది.

మాజీ వలంటీర్లతో టీడీపీ నేతల వాగ్వాదం

వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం ఉదయం వెంకటగిరి పట్టణంలోని టీచర్స్ కాలనీ 272 పోలింగ్ బూత్‌లో వైఎస్సార్ సీపీ తరఫున మాజీ వలంటీర్లు ఎన్నికల విధుల్లో ఉన్నారు. అక్కడికి చేరుకున్న టీడీపీ నేతలతో వారు విధుల్లో ఎందుకు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. దీంతో మాజీ వలంటీర్లు తాము ఎందుకు వెళ్లాలని నిలదీశారు. ఈక్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అదేవిధంగా ఇక్కడ ఉదయం ఈవీఎంలు మొరాయించాయి. అధికారులు వాటిని సరిచేసి పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

ఓటు వేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత

తిరుపతి సిటీ: ప్రజాస్వామ్యం పూర్తి స్థాయిలో పరిరక్షింపబడాలంటే వందశాతం పోలింగ్ నమోదు కావాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, జ్ఞానపీఠ్ మూర్తి దేవీ అవార్డు గ్రహీత కొలకలూరి ఇనాక్ అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక మహిళా వర్సిటీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఓటింగ్ శాతం పెంచేందుకు పలు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. కానీ ప్రధానంగా నగరాలలో ఓటింగ్ శాతం ఆశించిన స్థాయిలో నమోదు కాకపోవడం బాధాకరమన్నారు. యువత ఓటు హక్కు వినియోగంపై చైతన్యవంతులై తమ సమీప బంధువులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి అవసరం ఉందన్నారు. తన వయసు 85ఏళ్లు అని, కేవలం ఓటు వేయడానికి హైదరాబాదు నుంచి తిరుపతికి వచ్చానన్నారు. రాజ్యాంగం కల్పించి ఓటు హక్కును విధిగా ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని కోరారు.

కుదిరి గ్రామంలో ఓటు హక్కు వినియోగం కోసం తరలి వచ్చిన జనం



డీఓఎస్ కాలనీలో ఓ పోలింగ్‌స్టేషన్ వద్ద బారులు తీరిన ఓటర్లు



పెళ్లకూరులో ఓట్లు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

నియోజకవర్గంలో 81.32 శాతం నమోదు

సూళ్లూరుపేట : నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సోమవారం నిర్వహించిన పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాలకు ఆదివారం సాయంత్రానికి చేరుకున్న సిబ్బంది సోమవారం ఉదయాన్నే పోలింగ్ కేంద్రాన్ని సిద్ధం చేసి 6 గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. అయితే కొన్ని చోట్ల ఈవీఎంలు కాసేపు మొరాయించినా కాసేపటికే బాగుచేసి ఎన్నికలను సజావుగా నిర్వహించారు. ఆరు మండలాల్లో 304 కేంద్రాల్లో 2,42,610 మంది ఓటర్లకుగాను సాయంత్రం 5 గంటలకు 1,67,571 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 69.09 పోలింగ్ శాతం నమోదైంది. ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తే ఉదయం 9 గంటలకు 10.25 శాతం పోలింగ్ నమోదైంది. 11 గంటలకు 28.39శాతం, మధ్యాహ్నం 1 గంటకు 42.58 శాతం, మధ్యాహ్నం 3 గంటలకు 54.85 శాతం, సాయంత్రం 5 గంటలకు 69.07 శాతం పోలింగ్ నమోదైంది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించారు. అయితే నాయుడుపేట, సూళ్లూరుపేట పట్టణాల్లో ఇంకా పోలింగ్ జరుగుతూనే వుంది. సూళ్లూరుపేట పట్టణంలో ఆరు పోలింగ్ కేంద్రాల్లో, నాయుడుపేట పట్టణంలో ఏడు కేంద్రాల్లో ఇంకా పోలింగ్ కొనసాగుతూనే వుంది. ఓటర్లు బార్లు తీరి వుండడంతో పోలింగ్ అధికారులు కూడా పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ రెండు పట్టణాల్లో సుమారు 8 గంటల దాకా పోలింగ్ కొనసాగే అవకాశముందని ఎన్నికల అధికారి ఆర్ చంద్రముని తెలిపారు.

బారులు తీరిన ఓటర్లు

సూళ్లూరుపేట రూరల్ : సూళ్లూరుపేట మండలంలోని 19 పంచాయతీలో సాధారణ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7గంటల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మన్నారుపోలూరు ప్రాంతంలో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉండడంతో ఓటర్లు బారులు తీరారు. ఈ ప్రాంతంలో సాయంత్రం 6గంటల తరువాత పోలింగ్ కొనసాగింది. పోలీసులు అన్ని ప్రాంతాల్లో పర్యటించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. కోటపోలూరు, మంగళంపాడు గ్రామాల్లో ఈవీఎంలు కొంత సమయం మొరాయించాయి. దీంతో ప్రజలు కొంత సమయం ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్ ఏర్పాటు చేయడంతో వృద్ధులు ఇబ్బంది పడకుండా ఓటు హక్కును వినియోగిచుకున్నారు. మన్నేముత్తేరి సొంత గ్రామంలో ఓటు హక్కును ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి వినియోగిచుకున్నారు.

కాదలూరులో ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కిలివేటి

ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తన స్వగ్రామం కాదలూరులో ఉదయం 7గంటల సమయంలో బూత్‌లో తొలి ఓటు వేశారు. ఆయనతోపాటు భార్య సుభాషిణి, కుమార్తెలు సౌజన్య, డాక్టర్ దివిజ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



తడ: ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు

పెళ్లకూరులో 79 శాతం ఓటింగ్

పెళ్లకూరు: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మండలంలో మొత్తం 36 పోలింగ్ కేంద్రాల్లో 26,675ఓట్లకు గాను 21,176ఓట్లు పోలై 79శాతం ఓటింగ్ నమోదైంది. రావులపాడు, రోసనూరు, ఆర్ధమాల గ్రామాల్లో టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట ఘటనలు చోటుచేసుకున్నాయి. స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి శాంతి భద్రతలను పరిరక్షించారు. ఉదయం 7గంటల కంటే ముందే ఎక్కువ మంది ఓటర్లు క్యూలో నిల్చున్నారు. మండల కేంద్రంలో ఈవీఎంలు సక్రమంగా పని చేయకపోవడంతో ఓటింగ్ ప్రక్రియ కొంత ఆలస్యం అయ్యింది.

మందకొడిగా పోలింగ్

తడ: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. గ్రద్దగుంట పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ 9 గంటలకు ప్రారంభం కాగా అనంతరం కూడా పలు మార్లు ఈ బూత్‌లో ఈవీఎం ఇబ్బంది పెట్టింది. పోలింగ్ సిబ్బంది నిర్వాకంతో పోలింగ్ మందకొడిగా సాగింది. ఇరకంలో ఓటింగ్ సకాలంలో ముగిసినా ఈవీఎంలు పడవల ద్వారా ఒడ్డుకు చేరే సరికి పొద్దుపోయింది.



ఓటు హక్కును వినియోగిచుకున్న ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి

బారులుతీరిన ఓటర్లు

ఓజిలి: మండలంలోని 39 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. మండలంలోని కురుగొండ, ఓజిలి, ఆర్మేనిపాడు, అత్తివరం, ఇనుగుంట, భట్లకనుపూరు వంటి పెద్ద గ్రామాల్లో ఓటర్లు ఉదయం నుంచే బారులుతీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. యువత, మహిళలు పెద్దసంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్రాలు తరలివచ్చారు. ఓజిలి, పెదపరియ పోలింగ్ కేంద్రాల వద్ద రెండు వర్గాల మధ్య చిన్నపాటి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ రవిబాబు సంఘటన స్థలం చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండడంతో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిలమానుచేను గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ కార్యకర్తలు దాడి చేసి గాయపరిచారు. గాయపడిన వ్యక్తి తలకు బలమైన గాయమైనట్లు బంధువులు తెలిపారు. మండలంలో చెదురుమదురు ఘటనల నడుమ ఎన్నికల పోలింగ్ ప్రశాతంగా ముగిసింది.



పోలిరెడ్డిపాళెం, వెదురుపట్టు, అక్కరపాక, కేసీఎన్ గుంట ప్రాంతాల్లో ఓటు వేసేందుకు వీల్‌చైర్‌లో వస్తున్న వృద్ధులు



ఓజిలి: పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు



పెదపరియ పోలింగ్ కేంద్రంలో క్యూలో నిరీక్షిస్తున్న ఓటర్లు



డీవీ సత్రం, నెలబల్లి పోలింగ్ బూత్‌ల్లో బారులు తీరిన ఓటర్లు



నాయుడుపేటలో పోలింగ్ సరళి పరిశీలించి వస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య



ఓటు హక్కు వినియోగించుకున్న చైర్ పర్సన్ దీపిక తదితర నాయకులు



నాయుడుపేట జెడ్పీ హైస్కూల్‌లో ఓటు వేసిన ఐఆర్‌టీఎస్ అధికారి, హైదరాబాద్ రైల్వే డివిజన్ సీనియర్ డీసీఎం వై.బాలాజీ కిరణ్, విశ్రాంత అధ్యాపకురాలు పెంచలమ్మ

మొరాయించిన ఈవీఎంలు

- పలు చోట్ల ఆలస్యంగా మొదలైన పోలింగ్
- కొత్తపల్లిలో మూడు గంటల ఆలస్యం
- కొన్ని కేంద్రాల్లో రాత్రి వరకు కొనసాగిన ఓటింగ్

దొరవారిసత్రం: మండలం పరిధిలోని 41 పోలింగ్ కేంద్రాల్లో సార్వత్రిక ఎన్నికలు సోమవారం ఒకటి రెండు ప్రాంతాల్లో తప్ప మిగిలిన అన్ని చోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొత్తపల్లి గ్రామంలోని 156వ పోలింగ్ బూత్‌లోని ఈవీఎంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో 7గంటలకు మొదలు కావాల్సిన ఓటింగ్ సుమారు 10 గంటలకు మొదలు కావడంతో మూడు గంటల పాటు ఓట్లు వేసేందుకు నిరీక్షించాల్సి వచ్చింది. అదే విధంగా పోలిరెడ్డిపాళెం 173 పోలింగ్ బూత్‌లోని ఈవీఎం 12గంటల సమయంలో ఉన్నట్లు ఉండి పని చేయకుండా పోవడంతో గంట తరువాత మరో ఈవీఎం ఏర్పాటు చేసి ఎన్నికలు కొనసాగేలా అధికారులు చర్యలు చేపట్టారు. డీవీ సత్రంలోని ఈవీఎం సుమారు 20 నిమిషాలపాటు పని చేయలేదు.



కొత్తపల్లి పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో కిందనే కూర్చున్న ఓటర్లు

కొత్తపల్లి, పోలిరెడ్డిపాళెం, ఉచ్చూరు తదితర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌ల్లో రాత్రి ఎనిమిది గంటల వరకు ఓటింగ్ జరుగుతూనే ఉంది. వెదురుపట్టు, నెల్లూరుపల్లి, నేలపట్టు, ఆనేపూడి తదితర ప్రాంతాల్లో ఓటింగ్ నాలుగు గంటలకే ముగిశాయి.

సింగనాలత్తూరులో వాగ్వావాదం

సింగనాలత్తూరులోని 152 పోలింగ్ బూత్‌లో వైఎస్సార్ సీపీ ఏజెంట్‌పై స్థానిక టీడీపీ నాయకులు దురుసుగా ప్రవర్తించడంతో ఇరు పార్టీల నాయకుల మధ్య వాగ్వావాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ తిరుమలరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దువ్వూరు బాల చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం ఘటన స్థలానికి చేరుకుని సర్దుబాటు చేశారు. దీంతో సమస్య సద్దుమణిగింది.



నెలబల్లి పోలింగ్ బూత్ వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసాద్



పోలిరెడ్డిపాళెం పోలింగ్ బూత్‌లో రాత్రి వరకు కొనసాగుతున్న ఓటింగ్

ఈవీఎంలు పనిచేయక అవస్థలు పడిన ఓటర్లు



మేనకూరు గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

నాయుడుపేటటౌన్: సార్వత్రిక ఎన్నికల్లో సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ ఈవీఎంలు మొరాయించడంతో ఆలస్యమైంది. తీవ్ర ఎండలకు భయపడి అనేకమంది తెల్లవారు జామున 6 గంటలకే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నప్పటికీ చాలా చోట్ల ఈవీఎంలు వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు నానా తంటాలు పడ్డారు. పట్టణంతో పాటు మండలంలో మొత్తం 74 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో కంటే ఈ సారి గ్రామాల్లో 80 శాతానికి పైగా పోలింగ్ జరిగిందని నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పండ్లూరు పలు గ్రామాల్లో రాత్రి 8 గంటల వరకు కూడ ఓటర్లు బార్లు తీరి ఓటు హక్కు వినియోగించు కున్నారు. కొన్ని చోట్ల టీడీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడంతో స్వల్ప వివాదాలు చోటు చేసుకున్నాయి. పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలాలకు చేరుకుని సద్దుమణిగేలా చేశారు.



ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు



నాయుడుపేట పట్టణంలో బారులు తీరిన ఓటర్లు



నాయుడుపేటలో పోలింగ్ కేంద్రం వద్ద తనిఖీలు చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి